# విజయవంతులైన వ్యాపారుల తప్పులు[1]

### లూకా 12:13-21, పరిశీలన

అమూల్యమైనవి తక్కువ ధరలతోను, బొత్తిగా పనికి మాలినవి అత్యధికమైన ధరల బిల్లులతోనూ ప్రదర్శింపబడిన దానికి జీవితము పోల్చబడింది.[2] నేడు, నిజముగా విలువైనవి తరచుగా ముఖ్యం కానట్టు కన్పిస్తున్నాయి, కేవలం నిష్ప్రయోజనమైనవి అమూల్యంగా కన్పిస్తున్నాయి.

భౌతికత రాజ్యమేలుతున్న లోకంలో మనము జీవిస్తున్నాం.[3] ఆర్థికమైన విజయం ఆర్థిక స్తోమత, సొత్తును కూడ్చుకొనడంతో అనేకులు మునిగియున్నారు. దీన్ని అధికంగా నొక్కి చెప్పే వారిచేత ఆవరింపబడియుండి, నిజమైన విలువలను తేలికగా మైమరచి పోయేవీలుంది. మన లేఖన భాగంలో కన్పించే పరిస్థితి యిది: లూకా 12:13-21.

ఒక దినాన, ప్రభువైన యేసు బోధించుచుండగా, జనసమూహములోనుండి ఒకడు లేచి. "–బోధకుడా, పిత్రార్జితములో నాకు పాలు పంచిపెట్టవలెనని నా సహోదరునితో చెప్పుమని" ఆయన నడిగాడు (13 వ.). ఆ మనుష్యుని మనస్సు ప్రసంగం మీద నిలువలేదు. క్రీస్తు మాటలను ఆలకించడానికి బదులు, చిన్న కుటుంబ గొడవలలో అతడు మునిగియున్నాడు. ప్రతి సువార్తికునికి దాదాపు ఈలాటి అనుభవం ఉండవచ్చు. మనుష్యులను ప్రస్తుతానికి నిత్యత్వానికి సిద్ధపరచడానికిగాను అతడు ప్రసంగిస్తాడు. ఆరాధనా కార్యక్రమం ముగిసిన తరువాత, చెప్పిన బోధకు ఏ సంబంధం లేని ప్రశ్న ఒక వ్యక్తి అందులో ఉండి అడిగాడనుకో.[4]

ఆ మనిషి హృదయంలోనికి తన వర్తమానం చొరలేదని ప్రభువు దుఃఖపడియుంటారు. ఆయన – "ఓయీ, మామీద తీర్పరిగానైనను పంచిపెట్టువానిగానైనను నన్నెవడు నియమించెనని అతనితో చెప్పెను."[5] (14 వ.)[6] ఆ మనుష్యుని హృదయంలో గుండా చూస్తూ, అతని సమస్యను ఆయన గుర్తించారు. మరియు ఆయన వారితో – "మీరు ఏ విధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రతపడుడి; ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను" (15 వ.). అప్పుడాయన ఒక ఉపమానం చెప్పారు:

> ఒక ధనవంతుని భూమి సమృద్ధిగా పండెను. అప్పుడతడు – నా పంట సమకూర్చు కొనుటకు నాకు స్థలము చాలదు గనుక నేనేమి చేతునని తనలో తాను ఆలోచించుకొని – నే నీలాగు చేతును; నా కొట్లు విప్పి,[7] వాటికంటె గొప్పవాటిని కట్టించి, అందులో నా ధాన్యమంతటిని, నా ఆస్తిని సమకూర్చుకొని నా ప్రాణముతో – ప్రాణమా, అనేక సంవత్సరములకు, విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది; సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందుననెను. అయితే దేవుడు –

“వెఱ్ఱివాడా, యీ రాత్రికి నీ ప్రాణము నడుగుచున్నాను; నీవు సిద్ధపరచినవి ఎవనివగునని అతనితో చెప్పెను”[8] (16–20 వచనాలు).

“దేవునియెడల ధనవంతుడు కాక తనకొరకే సమకూర్చుకొనువాడు ఆలాగుననే ఉండునని” చెప్పి, ఆయన తన పాఠాన్ని ముగించారు (21 వ.).[9]

ఉపమానంలో చూపిన వ్యక్తి లోకము దృష్టిలో విజయవంతుడైయున్నట్టు గోచరిస్తాడు. ప్రాథమికంగా, అతడు వ్యవసాయదారుడును, వర్తకుడునైయున్నట్టు, రెండు వృత్తులలో బహు నేర్పరియన్నట్టును సూచించబడింది. నేడు మనమతని విజయవంతమైన వ్యాపారియని చెప్పవచ్చు. ధనార్జనలో యితనికి ఏ విధమైన ఆటంకాలు లేవనే చెప్పాలి. “ధనము అన్ని కీడులకు మూలము” అని చెప్పబడింది. “ధనాపేక్ష సమస్త కీడులకు మూలము” అని పౌలు అన్నాడు (1 తిమోతి 6:10ఎ). ధనము మంచికి వాడవచ్చు. “అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు” (మత్తయి 27:57) ప్రభువైన యేసుయొక్క శిష్యుడైయున్నాడు. సమస్య ధనానిది కాదు. దాని పట్ల గల చూపుతత్వమే సమస్య కావచ్చు. George W. Bailey యిలా అన్నాడు: “సంపద కలిగియుండడం అనేది నిజంగా సమస్య కాదు, ధనము పట్ల ఒకని తత్వమే సమస్య.”[10]

ధనవంతుడు చనిపోయినప్పుడు, అతని సమాధి చెంత మంచి లక్షణాలను ప్రస్తావించడంలో సమస్య ఉండదు. అతడు ఆ ధనాన్ని యథార్థంగానే సంపాదించి యుండవచ్చు. అనుమానాస్పదంగా అతడు ధనాన్ని సంపాదించక పోయి ఉండవచ్చు. అవినీతి కలిగినవాడు కాకపోవచ్చు; అతడు మంచి నీతి మార్గముననుసరించినవాడే అయ్యుండవచ్చు. ఏదియెలాగున్నా విజయంసాధించిన వ్యాపారి, తన ఆత్మ నశించే కొన్ని తీవ్రమైన తప్పులు జరిగించాడు.

## తప్పు # 1 - అతనికి విలువలను గూర్చిన జ్ఞానం లేదు

మొదటిగా, అతనికి విలువలను గూర్చిన జ్ఞానంలేదు. జీవనాన్ని సంపాదించుకొనడానికి అతడు దేవుని ప్రకృతి నియమావళిని అనుసరించాడు, కాని జీవాన్ని సంపాదించుకొనడానికి గాను దేవుని ఆత్మ సంబంధమైన చట్టాలను అతడు అలక్ష్యం చేశాడు.

గమ్యం, గురి, లక్ష్యాన్ని సూచించే సూత్రాలకంటె ముఖ్యమైనవి ఏవీలేవు. అలా చెప్పడం తప్పేమో కాని, నా జీవితాన్ని నడిపించే సూత్రం అదే అయ్యుంటే, నేను నేడు ధనవంతుడనై యుండేవాడనే. మనస్సు ఆలాటి ఆశతో నిండి ఉండాలని ధనార్జనను గురించి వ్రాసిన పుస్తకాలు సహజముగా నొక్కి చెప్తుతాయి. ఆలాటి గమ్యం అపాయకరమైనదని పౌలు అంటాడు:

> ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేక యుక్తములును, హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును. ఎందుకనగా ధనాపేక్ష నమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగి పోయి

నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి (1 తిమోతి 6:9, 10).

ధనవంతుడు తన సొత్తుతో ముందుగా ఆవరించబడ్డాడు. లేఖనం మనకు సూచించి నంత మట్టుకు, అతడు దేవుని గూర్చి గాని, తన సాటి మానవుని గూర్చి గాని వారిరువురి పట్ల తన బాధ్యతను గాని ఎన్నడూ ఆలోచించడు. కంటి ఎదుట ఉంచబడిన ఒక నాణ్యము మహాగొప్ప పర్వతాన్ని సయితము మరుగుచేయగలదు. ఆలాగే ఆస్తిపాస్తులతో ముందుగానే ఆవరింపబడిన వ్యక్తి జీవితంలో నిజంగా ముఖ్యమైన దాన్ని పోగొట్టుకో వచ్చు.[11]

దృశ్యమైనవి చూడక అదృశ్యమైనవి మనం చూడాలని.[12] ఎందుకంటె –"దృశ్యమైనవి అనిత్యములు[13] అదృశ్యమైనవి నిత్యములని" పౌలు వ్రాశాడు (2 కొరింథీ. 4:17, 18). "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు?" అని ప్రభువైన యేసు అడిగారు (మత్తయి 16:26). "దేవుని నీతి, ఆయన రాజ్యము" మొదటి స్థానంలో ఉంచుమని ఆయన ప్రతి ఒక్కరిని కోరారు (మత్తయి 6:33). ఒకని ధనమెక్కడ ఉండునో వాని హృదయమును అక్కడే ఉండునని ఆయన సెలవిచ్చారు (మత్తయి 6:21).

ధనవంతుడు తాత్కాలికమైన దానిపై తన హృదయాన్ని నిలిపిపాడు. "అయితే దేవుడు … యీ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నాను; నీవు సిద్ధపరచినవి ఎవనివగునని అతనితో చెప్పెను" (లూకా 12:20). ధన ధాన్యాదులు సమకూర్చుకొనడంలో ప్రజలు తమ కాలాన్ని గడుపుతారు అయితే చివరకు, అంతంలో వారికి ఏమి ఉంటుంది? ఏమీ లేదు.[14] ధనవంతుడు చనిపోయినప్పుడు తాను ఏమియు తీసికొని పోడని కీర్తన రచయిత అంటున్నాడు (కీర్తన. 49:16, 17). "నా తల్లి గర్భములో నుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగివెళ్లుదును" అని యోబు అన్నాడు (యోబు1:21ఎ). పౌలు యిలా వ్రాశాడు: "మనమీ లోకములోనికి ఏమియు తేలేదు, దీనిలోనుండి ఏమియు తీసికొనిపోలేము" (1 తిమోతి 6:7).[15] సమాధి తరువాత నిలువనిది ఏదియు ప్రాధాన్యతల జాబితాలో ఉండకూడదు. ప్రభువైన యేసు యిలా కోరారు:

> భూమిమీద మీకొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు. పరలోకమందు మీకొరకు ధనము కూర్చుకొనుడి, అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నము వేసి దొంగిలరు. నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును (మత్తయి 6:19, 20).

పశు సంపదగల ఒక ధనవంతుడు సువార్తికుని తనకు చేరువనున్న ఒక ఎత్తైయిన కొండమీదికి తోడుకొనిపోయి, తూర్పు, పడమర, ఉత్తర దక్షిణాల చుట్టూ చూడమన్నాడట "నీవు చూడగల కనుమేరకు, యిదంతా నాదే" యని అతడు తెలిపాడట. అప్పుడు, సువార్తికుడు అతనికి పరలోకము వైపుకు చూచించి, "దీనిలో నీది ఎంత?" అని అడిగాడట.

నిజంగా జీవితంలో అతి ముఖ్యమైనదేదో దానిని నేర్చుకొని, దానిని మొదట పెట్టాలి; ప్రధాన స్థానం దానికి యివ్వాలి.

## తప్పు # 2- అతడు స్వార్థంగా ఉంటాడు

రెండవది, విజయం సాధించిన వ్యాపారి స్వార్థపరుడై యుంటాడు. గ్రీకులో "నేను", "నా" అనే పదాలు ఈ కథను తెలిపే మూడు వచనాల్లో పన్నెండు సార్లు కన్పిస్తాయి.

ధనవంతులగుటకు ప్రయాసపడేటప్పుడు, ఒకడు తనను గూర్చియే ఆలోచన చేస్తాడు గాని యితరులను దృష్టిలో ఉంచుకోడు. ఒక క్రైస్తవ వ్యాపారి ఎంతో సంపాదించుతూ దానితో ఏమిచేయాలో తోచకయుండినట్లు నాతో అన్నాడు. "నేను తిరిగి దానిని పెట్టుబడి క్రింద పెట్టుతున్నాను" అని అతడు చెప్పాడు. దీనికి తరువాత, అతడెక్కడ సభ్యుడై యున్నాడో ఆ స్థానిక సంఘం చేసే యోగ్యమైన కార్యాలకు యివ్వమని సంఘం కోరింది. ఆ సంఘంలో ఉన్న ఎక్కువ మంది విధవరాండ్రకంటెను అతడు తక్కువ యిచ్చాడు! కిటికీ అద్దానికి, యింటిలో ముఖం చూచుకొనే అద్దానికి వ్యత్యాసం దాని వెనుక వేయబడే ఎఱ్రటి రంగే.[16] మామూలు కిటికీ అద్దం గుండా చూస్తే యితరులను నీవు చూడగలవు, కాని రంగుకొట్టిన అద్దంగుండా చూస్తే, నిన్ను నీవే చూచుకోగలవు.[17]

తన ధాన్యం నింపుకొనడానికి యింతకుముందే అతనికి కొట్లు ఉన్నాయని అతడు గుర్తించలేక పోయాడు: బాధపడుతున్న చేతులు, ఆకలిగొంటున్న నోళ్లు, చలితో బాధపడుతున్న వారి వీపులు, విధవరాండ్రు, దిక్కులేని పిల్లలు అతనికి కానరారు[18] (లూకా 12:33; ఎఫెసీ. 4:28).

ఇతరులకు సేవచేయడానికి దేవుడు మనలను భూమిమీద నిలిపాడు: "కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చెందినవారియెడలను మేలు చేయుదుము" (గలతీ. 6:10). పచ్చళ్లు అమ్మి కుబేరుడైన[19] John H. Heinz యిలాటి ఉద్దేశముగలవాడై యున్నాడు. "మొదట దేవుడు రెండవది యితరులు, మూడవది పచ్చళ్లు" "నీ డబ్బును గూర్చి తీర్పులో దేవుడు నిన్ను మూడు ప్రశ్నలు అడుగుతాడు: (1) నీకు కుదిరినంత సంపాదించగలిగావా? (2) దాన్ని యథార్థంగానే సంపాదించావా? (3) ఇతరులకు నీ దాన్ని వినియోగించావా." అని ఒక పెద్ద మనిషి తన కుమారునికి తెలిపాడు. ధనాన్ని కేవలం అనుభవించడం మాత్రమే కాదు; యితరులకు సహాయపడునట్లు దాన్ని పనిలో పెట్టాలి.

మన ఉపమానంలోని ధనవంతుని సొత్తు అతనిదే, అది తన యిష్టానుసారంగా ఉపయోగించుకుంటాడు. దానికి అతడు కేవలం గృహనిర్వాహకుడన్న విషయాన్ని అతడు గుర్తించలేక పోయాడు. చట్టపరంగా, మనం సొత్తు సంబంధాలకు సొంతగాళ్లమైయుంటాం. అయితే బైబిలు భావంలో ఏ ప్రభువు వాటిని మనకు ప్రసాదించారో ఆయన కొరకు మనం వాటిని భద్రం చేస్తాం.[20] "నాకు కలిగియున్నదంతయు నాదే, దానితో నేనేమి చేయాలో ఎవరూ నాకు ఏమి చెప్పలేరు" అనే ధనవంతుని తప్పును కొందరు కొనసాగిస్తునే ఉంటారు!

మనం సాగించే పోరాటాలలో, ప్రతి ఒక్కరు ఎదుర్కొనే మహాఘోరమైన పోరు స్వార్థానికి విరోధంగా సాగించేదే (ఫిలిప్పీ. 2:3 చూడు). ఎడిత్ అనే స్వార్థపరమైన యువతిని గూర్చి యిలా చెప్పబడింది, "ఎడిత్ అనే వ్యక్తి తూర్పు, పడమర, ఉత్తర దక్షణాలు చేతనే చుట్టబడిన తన చిన్న ప్రపంచంలో నివసించింది."[21] నీవు నేను ఎడిత్‌లా ఉండే అవకాశముందా? ఇతరుల అవసరతలను గూర్చి అక్కర కలిగియున్నామా, లేక సహాయం చేయు అవకాశాలను మనం ప్రతిఘటిస్తున్నామా? ఇతరులను గూర్చి ఆలోచింప నేర్చుకొనుటకు దేవుడు మనకు సహాయము చేయును గాక.

## తప్పు # 3- భౌతిక వస్తువులతో తన ఆత్మను తాను పోషింపగలనని తలంచాడు

మూడవది, భౌతికమైన వస్తువులతో తన ఆత్మను తాను పోషింపగలనని విజయవంతమైన వ్యాపారి తలంచాడు. అతడు తన ప్రాణముతో – "ప్రాణమా, అనేక సంవత్సరములకు, విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది; సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందుననుకొనెను"[22] (లూకా12:19).

ఆ మనిషి మాటలలోని అవివేకము విదితమైయుంది. ఒక టేబుల్ పైన ఒక వైపున[23] రుచిగల భోజ్యములున్నాయి, మరోవైపు బైబిలు ఉంది. ఒకటి దేహమునకు ఆహారము, రెండవది ఆత్మకు ఆహారము. ఒక దానిని మరియొకదానితో పోషించలేం. క్షయమగు ఆహారమునకును అక్షయమైన ఆహారమునకును గల తారతమ్యాన్ని ప్రభువు సూచించారు (యోహాను 6:27). "– మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోటినుండి వచ్చు ప్రతి మాటవలన జీవించును" (మత్తయి 4:4). భౌతికమైన దానికి కావలసినవి సమకూర్చుకొని, ఆత్మసంబంధమైన దానికి ఏమి లేక పోవడం మహా గొప్ప వెర్రితన మైయుంటుంది.

ధనవంతుని పడవేసిన వలలో మనము కూడ పడిపోయే అవకాశముంది కదా? "నాకు ఉంటే చాలు,[24] నేను ఎంతో సంతోషంగా ఉంటాను" అని నీవెప్పుడైన తలంచావా? అత్యధికంగా కూర్చు కొనడంవలన మానవునికి భద్రత సమాధానము కలుగుతుందని అనేకుల అంచనా. అయితే "ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కా"దని ప్రభువు అన్నారు (లూకా 12:15 JKV). ఎక్కువ సంపాదించడంవలన ఒకనికి సంతోషము కలుగదు. కాని మనకు కలిగియున్న దాని పట్ల సద్భావనవలన సంతోషం కలుగుతుంది. పౌలు యిలా వ్రాశాడు:

> సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమై యున్నది. మనమీలోకములోనికి ఏమియు తేలేదు, దీనిలోనుండి ఏమియు తీసికొని పోలేము. కాగా అన్న వస్త్రములు గలవారమైయుండి వాటితో తృప్తి పొందియుందము (1 తిమోతి 6:6–8).

"లోకమంతా ఆనందమనే ప్రయత్నంలో ఉంది. కాని అనేకులు తప్పు జాడలను

పడుతున్నారు" అని ఒక వ్యక్తి అన్నాడు. తీరని సంతోషము పొందుటలో లేదు యిచ్చుటలో ఉంది. "జీవితంలో ముఖ్యమైనది రాబడి కాదు, అది పోబడి" అని జాన్ బానిస్టర్ అన్నాడు.[25] "పుచ్చుకొనుటకంటె యిచ్చుట ధన్యత" అని ప్రభువైన యేసు అన్నారు (అపో. 20:35బి).

ఆత్మ (ప్రాణము) వస్తువులతో ఎన్నడే తృప్తిపరచబడదు. నీ ఆత్మకు కావలసిన దానిని నీవు యివ్వగోరినట్టయితే, నీ దేవునితో లోబడిన సంబంధము, యితరులతో ప్రేమ పూర్వకమైన బాంధవ్యము కలిగియుండాలి.

## తప్పు # 4- జీవితంపై "కౌలుదారీ" ఆలోచన అతడు కలిగియున్నాడు

ఆ ధనవంతుని యొక్క యితర తప్పులను మనం లెక్కించుకొంటూ పోవచ్చు, కాని నేను యింకా ఒకటి మాత్రమే ప్రస్తావించాలనుకుంటున్నా: జీవితంపై అతనికి కౌలుదారీ ఆలోచన ఉంది. అంటే, అనేక సంవత్సరాలు బ్రతుకుతాననే హామి ఉన్నట్టు అతడు తలంచాడు. "అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది" (లూకా 12:19). "అయితే దేవుడు, యీ రాత్రి నీ ప్రాణము (అడుగుచున్నారు) నీ యొద్ద నుండి అడుగబడుచున్నది"అని అంటున్నాడు (20 వ.).

ఈ లోకంలో తమకు కావలసినంత సమయముందని కొందరు తలంచుతున్నారు: క్రైస్తవుడయ్యేందుకు సమయం, ప్రభువు కొరకు జీవించే సమయం, స్త్రీ పురుషులుగా ఎలా ఉండవలసినదో ఎరిగి అలా ఉండడానికి సమయం ఉంచాలి. "అవును, ఆలాగే చేయాలని నాకు తెలుసు, నేను ఏదో ఒకరోజు అలా చేస్తాను" అని అనేకమంది నాతో అన్నారు. సొలొమోను యిలా హెచ్చరించాడు: "రేపటి దినమును గూర్చి అతిశయ పడకుము ఏ దినము ఏది సంభవించునో అది నీకు తెలియదు" (సామెతలు 27:1). భవిష్యత్తు కొరకు నమ్మకంగా ప్లాన్లు వేసేవారిని గూర్చి యాకోబు యిలా వ్రాశాడు:

> నేడైనను రేపైనను ఒకానొక పట్టణమునకు వెళ్లి అక్కడ ఒక సంవత్సరముండి వ్యాపారముచేసి లాభము సంపాదింతము రండని చెప్పుకొనువారలార, రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే. గనుక – ప్రభువు చిత్తమైతే మనము బ్రదికియుండి ఇది అది చేతుమని చెప్పుకొనవలెను (యాకోబు 4:13–15).

జీవితము అల్పమైనదిగాను అనిశ్చయమైనదిగాను ఉంది. స్త్రీ కనిన నరుడు కొద్ది దినములవాడై మిక్కిలి బాధనొందును. "పువ్వు వికసించినట్లు వాడు పెరిగి వాడిపోవును నీడ కనబడక పోవునట్లు వాడు నిలువకపోవును" అని బైబిలు అంటుంది (యోబు 14:1, 2). మనం రేపటిమీద ఆధారపడలేం, ఎందుకంటే – రేపు అనేది ఎన్నడూ రాకపోవచ్చు, చేయవలసిందేదో నేడే చేయాలి.

మరణాన్ని గూర్చిన ఆలోచనను మనం తప్పించుతాం, కాని అది రావచ్చు –

అనుకోకుండగనే – తరచుగా ఆ ఆలోచన వస్తుంది. ధనవంతుడు, తన యౌవన ప్రాయంలో, అనేక సంవత్సరాలున్నాయని తలంచి యుండవచ్చు. అయితే దానికి భిన్నంగా, అతనికి ఇరువది నాలుగు గంటలు కూడ లేవు. "ఈ రాత్రి నీ ప్రాణము అడుగబడుతుంది." వార్త పత్రిక హెడ్ లైన్స్ నుండి "తటాలున మరణము" అని కేకలు వేస్తుంది![26] మరణమునకు అతీతుడు ఎవ్వడూ లేడు. దాన్ని నిరోధించే టీకాలు ఏవీ లేవు (హెబ్రీ. 9:27). అతని ఆరోగ్యాన్ని గూర్చి బహు జాగ్రత్తగా ఉండే మనిషిని గూర్చి నేను చదివాను.[27] అతడు తన కొలెస్ట్రాల్ లెవల్ తనిఖీ చేసికొంటూ ఉంటాడు. సరియైన భోజన పదార్థాలను తింటాడు. వ్యాయామం చేస్తాడు. డాక్టరు వద్ద రెగ్యులర్ చెక్అప్‌లు చేసుకొంటాడు. అతడు ట్రక్కుగుద్దడంతో చచ్చిపోయాడు! మనలో ఎవనికి రేపటిని గూర్చిన హామీలేదు. నిత్యత్వం కొరకు సిద్ధంగా ఉండడం ఎంతైనా అవసరమైయుంది.

ఇప్పుడు నీ ప్రాణము నడుగుతున్నాడని ప్రభువు అంటే, నీవు ఏమి చేయగలవు? నీ ఆత్మ సంసిద్ధమైయుందా? "నవ ప్రపంచంలో, ఆత్మ హానిలేనిది, అయినా పనికి మాలిన బంధకం – అది అపెండిక్స్ వంటిది" అని ఒకడు వ్రాశాడు.[28] అయితే ఆత్మ వ్యక్తి యొక్క అమూల్యమైన సొత్తైయుందని బైబిలు అంటుంది–అంటే, వాస్తవంగా, అతడేమైయున్నాడో వాని సారమైయుంది. ప్రాణం పోయిందంటే, అంతా పోయినట్టే. ప్రభువైన యేసు ప్రశ్నలను జ్ఞాపకం చేసికో: "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ... (మత్తయి 16:26ఏ). అది అతనికి ఏ ప్రయోజనము లేదు అని అర్థం. "ఈ రాత్రి నీ ప్రాణము అడుగబడుచున్నది" అనే ఈ భయంకరమైన మాటలకు మనలో ప్రతి ఒక్కడు సిద్ధపడవలసి యుంటాడు.

## ముగింపు

ధనవంతుని సమాధి కార్యక్రమాన్ని జరిగించే సువార్తికుడు అతని గూర్చి మంచి మాటలు చెప్పడంలో ఏ సమస్యను అనుభవించడని నేను ముందుగానే ప్రస్తావించాను. లేదా అతని పాతిపెట్టేవారికి వాని సమాధి పై వ్రాసే రాతకు కష్టముండదు: ప్రముఖ పౌరులలో ఒకరు యిక్కడ నిద్రించాడు "ఏది యెలాగున్నా, ప్రభువు అతని కొరకు సిద్ధం చేసింది – వెర్రివాడు యిక్కడ పాతిపెట్టబడ్డాడు" అని ప్రభువు అంటారు. విజయవంతమైన వ్యాపారి చేసిన తప్పులను మనం చేయకుండునట్లు దేవుడు మనకు సహాయము చేయును గాక:

- మన విలువల వివేచనపై మనం పని చేయాలి.
- స్వార్థపరులం కాకుండా చూచుకోవాలి.
- మన ఆత్మలను భౌతికమైన వాటితో తృప్తిపరచాలనుకోకుండా చూచుకోవాలి.
- మన "జీవితానికి లీజ్" విధానం లేదని ఎరగాలి.

ముగించుతుండగా, చివరి పాయింటును ఆలోచించుదాం. మరొక దినం జీవిస్తామనే

హామి మనకేమి లేదు. నీ మనస్సాక్షిని ఈ పాఠం రేకెత్తించే అవకాశముంది. ఒక వేళ, యిది నీ పాపాన్ని ఒప్పించి కూడ ఉండవచ్చు. ఆలాగైనట్టయితే, ఈ జీవితము అల్పమైనది అనిశ్చయమైనదని గుర్తించు, నేడే దేవుని కనికరమునకు సమర్పించుకో.

మనలో ఎక్కువ మందిమి సమయాన్ని గూర్చి ఆలోచిస్తూ ఉంటాం.[29] సామాన్యంగా అడిగే ప్రశ్న: “ఇప్పుడు సమయమెంత?” భౌతికమైన లోకంలో యిప్పుడు సమయమెంతో నా చేతనున్న గడియారం చెప్పుతుంది; మరియు నా చేతిలో ఉన్న బైబిలు గ్రంథం ఆత్మసంబంధంగా సమయమెంతో తెలుపుతుంది.[30] పాపి రక్షింపబడుటకు యిదియే సమయం (మార్కు 16:15, 16; అపొ. 2:38). విశ్వాసంలో తప్పిపోయినవారు పునరుద్ధరింపబడడానికి యిదియే సమయం (గలతీ. 6:1; అపొ. 8:22, 23; యాకోబు 5:16) “ఇదే మిక్కిలి అనుకూల సమయము, ఇదే రక్షణ దినము” (2 కొరింథీ. 6:2బి).

## నోట్సు

నేను వెళ్లిన లేక జీవించిన ప్రతి స్థలములోను లూకా 12:13–21లోని సందేశం అవసరమైయుంది “ఉపమానములన్నిటిలో మంచి సమరయుని ఉపమానం బహు ఆచరణ యోగ్యమైనదైయుంటే, ధనవంతుడగు వెర్రివాని ఉపమానం బహుగా అవసరమైనదై యుంది” అని Neil Lightfoot వ్రాశాడు.[31] దీన్ని నేను ప్రసంగవేదికనుండి మాట్లాడడం మాత్రమే గాక, సాంఘీక నాయకులతో కూడా దీన్ని ముచ్చటించాను. సింపుల్ పాఠంను నేను సూచించినట్టు గమనించి యుండవచ్చు.

---

సూచనలు

[1]చాల కాలం క్రితం ఈ ప్రసంగమును తయారు చేసాను. మూల ప్రతుల పేర్లను వ్రాసి ఉంచుకోలేదు గనుక ఎవరికి కృతజ్ఞతలు తెలపాలో తెలియనందులకు క్షమించండి. [2]కొన్ని స్థలాల్లో కొట్లకు వెళ్లే త్రోవ ప్రక్కన కొట్లలోని వస్తువులను వాటి ధరలతో సూచికగా ఉంచి ప్రదర్శిస్తూ ఉంటారు. రాత్రుల్లో ధరల పట్టీనీ మార్చివేస్తుంటారు అనే ఉదాహరణను ఉపయోగించవచ్చు. [3]నీ శ్రోతలకు వర్తించే ఉదాహరణనిమ్ము. [4]వ్యక్తిగతమైన ఒక ఉదాహరణను ఉపయోగించు. [5]గ్రీకులో “నీవు” అనే పదం బహు వచనం. ఇక్కడ అది “నీవు నీ సహోదరుడు” అనే దాన్ని సూచించవచ్చు. [6]ప్రభువైన యేసుకు సర్వాధికారమియ్యబడియుంది (మత్తయి 28:18). ఒక రోజు ఆయన మనకు తీర్పు తీర్చు న్యాయాధిపతి కానున్నారు (అపొ. 17:31). అయితే అల్పమైన తగువులను తీర్చడానికి ఆయన భూలోకములో ఆగిపోదలచుకోలేదు. [7]కొట్లు అనే దానికి నీకు ఏలాటి భావం కలిగినా, ఆ దేశంలో, ధాన్యపు నిలువలు పాతరలలోనో, కుండలలోనో పోసికొని దాచుకునే వారని చెప్పబడింది. [8]నీవు సిద్ధపరచినవి ఎవరివగును? అనే ప్రశ్నను గూర్చి (యోబు 27:16, 17; కీర్తన 39:6; 49:10; ప్రసంగి 2:18, 19, 21). [9]దేవుని పట్ల ధనవంతుడు అంటే – మనకు కలిగినదంతా దేవుని వలన అనుగ్రహింపబడిందని కృతజ్ఞతతో గుర్తించి, యితరుల మేలు కొరకు దేవుని మహిమ కొరకు దానిని ఉపయోగింప ప్రయాసపడడం. (Warren W. Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 1 [Wheaton, lll.: Victor Books, 1989], 221). J. B. Phillips translationలో –“దేవుని విషయంలో ధనవంతుడు కాక” (*The New Testament in Modern English*, 151). [10]George W. Bailey, “The Rich Can Be Fools and Fools Can Be Rich,” *The Preacher's Periodical* (July 1982): 26.

[11]డబ్బనేది నిజముగా ముఖ్యమైనదేదో దానిని సూచిస్తుంది. ప్రతి అమెరికా నాణ్యం మీద “మేము దేవునిని నమ్ముతున్నాం” అని ఉంది. [12]కనబడేలా నోటును గాని నాణ్యాన్నిగాని పైకెత్తి చూడు. [13]డబ్బును Visual aidగా వినియోగింపవచ్చు. [14]పాఠములో నీవు నాణ్యమును ఉపయోగిస్తుంటే అది చూపించే వరకు దాచి ఉంచు. [15]శవపు

దుస్తులకు జేబులు ఉండవు అనేది నేటికి కూడ వాస్తవం. [16]అద్దముల వెనుక వాటికి రంగు వేయడమనేది వాడుకే. [17]శుభ్రమైన నీటితో చిన్న అద్దముతో ప్రదర్శించి చూపవచ్చు. [18]ఈ వాక్యము సేకరింపబడింది – Ambrose, a fourth century bishop of Milan (quoted in Richard C. Trench, *Notes on the Parables of Our Lord* [Westwood, N.J.: Fleming H. Revell Co., 1953], 341). [19]అమెరికా ప్రాంతంలోని వారికి ఇది పరిచయం. [20]సమస్త దీవెనలు దేవుని యొద్దనుండి వస్తాయి (ద్వితీయో. 8:18; 1 దిన. 29:14; యాకోబు 1:17; మనం ఒక రోజున లెక్కచెప్ప వలసిన గృహనిర్వాహకులమై యున్నాం (లూకా 16:2; 1 కొరింథీ. 4:2).

[21]William Barclay, *The Gospel of Luke*., rev. ed., The Daily Study Bible Series (Philadelphia, Westminister Press, 1975),164. [22]తన ఆత్మకు ధనవంతుని ఉపదేశాన్ని "తినుము, త్రాగుము సుఖింతుము" అనే రూపంలో ఒక రచయిత వివరించాడు. [23]రొట్టెను ఒక చేతిలో, బైబిలును మరొక చేతిలో ఎత్తి చూపే చిత్రాన్ని ఉపయోగించవచ్చు. [24]క్రొత్త యిల్లు లేక క్రొత్త ఉద్యోగం లేక శ్రోతలకు అవసరమైన దాన్ని చెప్పు. [25]John Banister, *The Sermons of John Banister,* Great Preachers of Today Series, vol.8, ed., J. D. Thomas (Abilene, Tex.: Bibilical Research Press, 1965), 116. [26]ఆకస్మాత్తుగా మరణించిన వారి సంభవాలు దిన పత్రికలలో వస్తుంటాయి. [27]ఆమెరికా ప్రాంతంలోని జనులు తమ ఆరోగ్యం గురించి కొన్ని ప్రత్యేక పద్ధతులలో జాగ్రత్తలు తీసుకుంటారు. [28]అప్పండిక్స్ అనేది చిన్న ప్రేగును పెద్ద ప్రేగును కలిపే చిన్న అవయవమైయుంది. దానిని "ఏ పని చేయని" అవయవంగా పరిగణిస్తారు. [29]కొన్ని దేశాలలో సమయమును గూర్చిన స్ఫూర్తికలిగి ఉంటారు. మీ దేశానికి దీనిని అన్వయింపచేయి. [30]మీ గడియారమును, బైబిలును, సూచిస్తు చెప్పవచ్చు.

[31]Neil R Lightfoot, *The Parables of Jesus,* Part 1, (Austin, Tex.: R. B. Sweet Co., 1963), 73.